Registered No. HSE-49. [Price : Rs.1-00

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-B EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 2] AMARAVATI, TUESDAY, 13th JANUARY, 2026.**

## ANDHRA PRADESH ACTS, ORDINANCES AND REGULATIONS Etc.,

The following is the authoritative text in English Language of the Ordinance promulgated by the Governor on the 12th January, 2026 is being published under Article 348(3) of the Constitution of India for general information:-

## ANDHRA PRADESH ORDINANCE No. 2 OF 2026.

Promulgated by the Governor in the Seventy-sixth year of the Republic of India.

## AN ORDINANCE FURTHER TO AMEND THE ANDHRA PRADESH GRAMA SACHIVALAYAMS AND WARD SACHIVALAYAMS (GSWS) ACT, 2023.

Whereas, the Government have established 15004 Village / Ward Secretariats across the State for delivery of Services & Welfare Schemes benefits to the eligible citizens at their door steps vide G.O.Ms.No.IIO, PR&RD (MDL-I) Department, dated: 19.07.2019 and G.O.Ms.No.217, MA&UD (UBS) Department, dated:20.07.2019;

And Whereas, consequently, the Government have created Department of Grama Volunteers / Ward Volunteers and Village Secretariats/Ward Secretariats vide G.O.Ms.No.156, GAD (Cabinet- II) Department, dated: 21.12.2019;

And whereas, the Andhra Pradesh Legislature has enacted “the Andhra Pradesh Grama Sachivalayams and Ward Sachivalayams (GSWS) Act, 2023” to provide a new structure for delivering innumerable other citizen centric services and amenities including the indicative list of citizen services mentioned in the 11th and 12th Schedule of the Constitution of India and to provide a statutory

framework for the Grama Sachivalayams and Ward Sachivalayams and for the matters connected there with or incidental there to;

And whereas, the Government have issued orders vide G.O. Ms. No.01, GSWS Department, dated:25.01.2025 and G.O. Ms. No.10, GSWS Department, dated: 28.08.2025 for establishment of GSWS 3 tier Structure at District, Mandal / ULB levels and sanctioned number of posts for effective monitoring, coordination and functioning of Village / Ward Secretariats;

And whereas, further, the Andhra Pradesh Government by 2047 envisions a state of Happy, Thriving, and Responsible Telugus, fostering a Progressive and Inclusive Community, a Valley of Innovation, a Knowledge Hub for global community, with unparalleled Speed of doing Business. It is necessary to reorient the Village/Ward Secretariats for achieving the Swarna Andhra and Viksit Bharat @2047 goals and vision;

And whereas, there is a need to revise roles and responsibilities of functionaries as per the Swarna Andhra Vision document. The Village /Ward Secretariats shall play a pivotal role in achieving Swarna Andhra Goals i.e., Economic and Industrial Development of Andhra Pradesh along with Human Resource Development for addressing individual, family & community needs of the citizens duly utilizing the services at Village /Ward Secretariat;

And whereas, the present name of the GSWS Department no longer accurately describes the Department's present activities, responsibilities or full range of services to be delivered it is necessary to change the nomenclature in view of strategic and operational reasons. The name shall have a better reflection of the Department its current functions, scope and strategic alignment with the broader objective of the subsequent goals;

And whereas, hence, it is proposed to change the nomenclatures of the GSWS Department, Directorate, Village / Ward Secretariats and the District GSWS Offices as mentioned below:

(a) GSWS Department to be named as Department of Swarna Gramam and Swarna Wardu;

(b) The Director, GSWS to be named as Director, Swarna Gramam and Swarna Wardu;

(c) Grama Sachivalayam to be named as Swarna Gramam - Village Name; (Or)

Grama Sachivalayam to be named as Swarna Gramam-Area Name-Village Name (in case of multiple Secretariats in a Village);

(d) Ward Sachivalayam to be named as Swarna Wardu- Ward No. / Area- ULB Name;

(e) The District GSWS Office to be named as the District Swarna Gramam and Swarna Wardu Office and the Officer who is looking after the same named as District Swarna Gramam and Swarna Wardu Officer (DSG&SWO);

(f) The GSWS Sections established in Mandals/ ULBs under GSWS 3 tier Structure to be named as Mandal Swarna Gramam Section and Urban Swarna Wardu Section and the Officer who is looking after the same named as Mandal Swarna Gramam Officer/Urban Swarna Wardu Officer (MSGO/ USWO).

And whereas, the above Swarna Gramam and Swarna Wardu Offices shall work for overall development of citizens; Economically, Socially, Culturally and make the Swarna Gramam and Swarna Wardu in Rural and Urban areas respectively as **Sustainable Development Centres** (సుస్థిరాభివృద్ధి కేంద్రాలు ”) with the following Roles & Responsibilities in addition to the existing:

(a) Implementation of various Welfare schemes and Programs.

(b) Development of Physical & Environmental Infrastructure.

(c) Good Governance (Suparipalana) which will include Service Delivery, Skilling & Technology Upgradation.

And Whereas, it has been decided to give effect to the above objectives immediately;

Accordingly, the Government has decided to amend the Andhra Pradesh Grama Sachivalayams and Ward Sachivalayams (GSWS) Act, 2023 suitably;

And Whereas, the Legislature of the State is not in session now and the Governor of Andhra Pradesh is satisfied that circumstances exist which render it necessary for him to take immediate action.

Now, therefore, in exercise of the powers conferred by clause(1) of Article 213 of the Constitution of India, the Governor hereby promulgates the following Ordinance: -

**1.** (i) This Ordinance may be called the Andhra Pradesh Grama Sachivalayams and Ward Sachivalayams (GSWS) (Amendment) Ordinance, 2026. Short title and commencement.

(2) It shall come into force at once.

Amendment of Section 1.

**2.** In the Andhra Pradesh Grama Sachivalayams and Ward Sachivalayams (GSWS) Act, 2023 (hereinafter referred to as the Principal Act), in section 1, in sub-section (1), "for the words "Andhra Pradesh Grama Sachivalayams and Ward Sachivalayams (GSWS)" the words "Andhra Pradesh Swarna Gramam and Swarna Wardu(SGSW)" shall be substituted.

Amendment of Section 2.

**3.** In the Principal Act, in section 2, -

"(i) In clause (1), for the words Andhra Pradesh Grama Sachivalayams and Ward Sachivalayams (GSWS)" the words "Andhra Pradesh Swarna Gramam and Swarna Wardu (SGSW) shall be substituted.".

(ii) for clause (3) the following shall be substituted, namely,-

"(3) "Commissioner" means the Commissioner/Director

of Swarna Gramam and Swarna Wardu".

(iii) in clause (5), for the words "Grama Sachivalayams and Ward Sachivalayams (GSWS) Department" the words "Department of Swarna Gramam and Swarna Wardu (SGSW)" shall be substituted.

(iv) in clause (7), for the words "Sachivalayams in Urban and Rural areas" the words "Swarna Gramam in rural areas and Swarna Wardu in urban areas" shall be substituted.

(v) for clause (12), the following shall be substituted, namely,-

"Swarna Gramam/ Swarna Wardu means the building / area / structure/office established under various Government Orders issued hitherto and controlled/managed/monitored by the Commissioner/ Director of Swarna Gramam and Swarna Wardu and called as Swarna Gramam in Rural Areas and Swarna Wardu in Urban Areas.".

Amendment of Section 3.

**4.** In the Principal Act for section 3, the following shall be substituted, namely,-

"(a) In accordance with the provisions of this Act, the Department for monitoring of Swarna Gramam in rural areas and Swarna Wardu in urban areas shall be called as "Department of Swarna Gramam and Swarna Wardu(SGSW)" herein after called as " Department".

(b) The Village Secretariats and Ward Secretariats established under various Government Orders issued by the Government from time to time are now renamed as Swarna Gramam in rural areas and Swarna

Wardu in urban areas and shall be deemed to have been organized and constituted under the provisions of this Act.

(c) Department of Swarna Gramam and Swarna Wardu (SGSW) shall constitute,-

(i) Special Chief Secretary / Principal Secretary / Secretary to Government, Department of Swarna Gramam and Swarna Wardu (SGSW)”.

(ii) Commissioner / Director of Swarna Gramam and Swarna Wardu.

(iii) Director, AP State Institute of Rural Development and Panchayat Raj (APSIRDPR).

(iv) The functionaries of Swarna Gramam in rural areas and Swarna Wardu in urban areas and the staff drafted for the Department either on Deputation or otherwise, the staffing pattern and the criteria / eligibility thereof shall be consistent with Article 309 of the Constitution of India.

(v) District Swarna Gramam and Swarna Wardu Officer(DSG&SWO) shall look after District Swarna Gramam and Swarna Wardu Office.

(vi) Mandal Swarna Gramam Officer / Urban Swarna Wardu Officer shall look after Swarna Gramam and Swarna Wardu in Mandal/ ULB Offices respectively.

**5.** In the Principal Act, in section 4, for clause (c), the following shall be substituted, namely,- Amendment of Section 4.

“(c) The Secretary shall be responsible for overseeing the functioning of Department of Swarna Gramam and Swarna Wardu(SGSW).”.

**6.** In the Principal Act, in section 5,- Amendment of Section 5.

(i) in clause (c ) for the words “ Sachivalyams” the words “Swarna Gramam in rural areas and Swarna Wardu in urban areas” shall be substituted.

(ii) for clause (e), the following shall be substituted, namely,-

“(e)Commissioner/Director shall review the performance of the Swarna Gramam in rural areas and Swarna Wardu in urban areas periodically and take appropriate steps to streamline the functioning of Swarna Gramam and Swarna Wardu including initiation of disciplinary proceedings against the Functionaries wherever found appropriate”.

Amendment of Section 6.

**7.** In the Principal Act, in section 6, in clause (b) for the words "GSWS Department" the words "Department of Swarna Gramam and Swarna Wardu (SGSW)" shall be substituted.

Amendment of Section 9.

**8.** In the Principal Act, for section 9, the following shall be substituted, namely,-

"9. The following functionaries of the various Line Departments are to be positioned to perform the functions in the Swarna Gramam in Rural areas and Swarna Wardu in Urban Areas as detailed below:-

**TABLE – I**
**Functionaries of Swarna Gramam**

| Sl. No. | Designation of the Functionaries | Primary Functions | Line Department |
|---|---|---|---|
| 1. | Panchayat Secretary (Grade-V) | Executive Officer of the Panchayati, act as Liaison Officer between Gram Panchayat and Swarna Gramam, Convener, Custodian of Assets/Records – Drawing and Disbursement Officer etc., | Panchayat Raj & Rural Development |
| 2. | Panchayat Secretary (Grade -VI) (Digital Assistant) | Processing of Requests & Delivery of services after due approval etc., | Panchayat Raj & Rural Development |
| 3. | Engineering Assistant | Execution of infrastructure related works like Roads, Drains, Water supply, Vikasit Bharat – Gurantee for Rozgar Ajeevika Mission (Gramin) and Mana Badi–Mana Bhavishyatthu etc., | Panchayat Raj & Rural Development |
| 4. | Welfare & Education Assistant | Delivery of Welfare Schemes-NTR Pension Bharosa, Mastyakara Sevalo, Auto Drivers Sevalo, Thalliki Vandanam, inspection of Schools regarding Non-Academic activities like Mid-Day Meal implementation etc., | Social Welfare/ Tribal Welfare |
| 5. | Agriculture /Horticulture / Sericulture Assistant | RSK Kendra - Integrated Village Plan - Departmental Schemes/ Services etc., | Agriculture and Co-operation |
| 6. | Veterinary / Fisheries Assistant | Selection of beneficiaries for State & Central Schemes, processing of applications under Animal Feed Act, Aquaculture etc., | Animal Husbandry / Fisheries |
| 7. | Village Revenue Officer (Grade-II) | Land records, Civil Supply matters, assist in issue of Certificates like: Caste, Income Certificates etc., | Revenue |
| 8. | Survey Assistant | Detailed Survey of Lands, maintaining of all Survey Registers etc., | Revenue |
| 9. | Mahila Police/Grama Mahila Samrakshana Karyadarshi | Ensure safety for Women and Children etc., | Home |

| | | | |
|---|---|---|---|
| 10. | Energy Assistant | Identify Power Supply problems, short circuit points and Transformer failures, assist DISCOM staff etc., | Energy |
| 11. | Auxiliary Nurse Midwife (ANM) | Pregnancy care (Neo-Natal/ Post-Natal), Child-Birth, Nutrition, Communicable & Non-Communicable diseases etc., | Health, Medical & Family Welfare |

**TABLE-II**
**Functionaries of Swarna Wardu**

| Sl. No. | Designation of the Functionary | Primary Functions | Line Department |
|---|---|---|---|
| 1. | Ward Administrative Secretary | Collection of Taxes, Assessment of Properties & other resources collection, act as Team Leader and In-charge of the Swarna Wardu etc., | Municipal Administration & Urban Development |
| 2. | Ward Sanitation & Environment Secretary | Sanitation, Door to door collection of Solid Waste, Implementation of Swarna Andhra- Swachh Andhra (SASA) and various other programs etc. | Municipal Administration & Urban Development |
| 3. | Ward Data Processing Secretary | Service Provider for processing of Requests & Delivery of services after due approval, Aadhar and CSC services etc. | Municipal Administration & Urban Development |
| 4. | Ward Amenities Secretary | Execution of Infrastructure works like Water supply, Roads, Drains, Culverts, Housing works and Mana Badi–Mana Bhavishyatthu etc., | Municipal Administration& Urban Development |
| 5. | Ward Welfare & Education Secretary | Welfare activities, Delivery of Welfare Schemes and Co-ordination with SHGs. Functioning of Schools, Mid-Day Meal Program etc., | Municipal Administration & Urban Development |
| 6. | Ward Planning and Regulation Secretary | Assist in issuing of Building permissions, Layout approvals, identification of encroachments, maintain & monitor Mortgage Register, maintain Prohibitory Property Watch Register etc., | Municipal Administration & Urban Development |
| 7. | Ward Revenue Secretary | Land records, Civil Supply matters, assist in issue of Certificates like: Caste, Income, Certificates etc., | Revenue |
| 8. | Ward Women and Weaker Sections Protection Secretary/Ward Mahila Samrakshana Karyadarshi | Ensure safety for Women and Children etc., | Home |
| 9. | Ward Energy Secretary | Identify Power Supply problems, short circuit points and Transformer failures, assist DISCOM staff etc., | Energy |
| 10. | Ward Health Secretary | Pregnancy Care (Neo-Natal/Post-Natal), Child-Birth, Nutrition, Communicable & Non-Communicable diseases etc., | Health, Medical & Family Welfare |

**Note 1:** Mahila Police or Grama Mahila Samrakshana Karyadarshi/ Ward Mahila Samrakshana Karyadarshi (or by any other designation it is called) shall not be a "Police" within the meaning of the Police Act, 1861 or such other laws which govern functioning of the Police Department in the State of Andhra Pradesh (Central Act No.5 of 1861);

**Note 2:** Allotment of the functions to the functionaries shall be in accordance with guidelines issued from time to time by the Government or the Line Department as the case may be.

**Note 3:** Functionaries are governed by the Service Rules issued by the respective Line Departments.

**Note4:** The Government have authority to categorise Swarna Gramam in Rural areas and Swarna Wardu in Urban areas and functionaries', to prescribe the number of functionaries to work in those Swarna Gramam and Swarna Wardu.

**Note 5:** The above Functionaries shall discharge the functions, duties and works entrusted by the Swarna Gramam and Swarna Wardu Department from time to time.

Amendment of Section 10.

**9.** in the Principal Act, in section 10,-

(i) for clauses (a) and (b), the following shall be substituted, namely,-

**" (a) Service Delivery**

(i) To deliver citizen-centric services through Swarna Gramam in Rural areas and Swarna Wardu in Urban areas.

(ii) The services delivered by the Swarna Gramam in Rural areas and Swarna Wardu in Urban areas shall be in accordance with the notifications issued by the Government from time to time on collection of such service charges as may be prescribed from time to time.

(iii) The services, delivered through Swarna Gramam in rural areas and Swarna Wardu in urban areas, duly approved by the respective authorities under different laws shall be treated as valid in law, notwithstanding anything contrary to the law for the time being in force.

(iv) The certificates delivered to the citizens on account of service delivery by the Department shall have legal validity, as per the concerned enactments.

**(b) Implementation of Welfare Schemes**

The Department shall issue guidelines, Standard Operating Procedures (SOP) and provide necessary logistical support for the implementation of welfare schemes through 'Swarna Gramam in rural areas and Swarna Wardu in urban areas".

**10.** In the Principal Act, in section 15, for the words "Grama Sachivalayams and Ward Sachivalayams" the words "Swarna Gramam in rural areas and Swarna Wardu in urban areas" shall be substituted. Amendment of Section 15.

**S. ABDUL NAZEER,**
Governor of Andhra Pradesh.

**GOTTAPU PRATIBHA DEVI,**
Secretary to Government,
Legal and Legislative Affairs & Justice,
Law Department.

Registered No. HSE-49. [Price : Rs.**1-00** Paise]

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART -IV-B EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 2] AMARAVATI, TUESDAY, 13th JANUARY, 2026.**

**ఆంధ్రప్రదేశ్ చట్టములు, అధ్యాదేశములు మరియు వినియమములు మొదలగునవి.**

2026, జనవరి, 12వ తేదీన గవర్నరు జారీ చేసిన ఈ క్రింది అధ్యాదేశపు ఇంగ్లీషు భాషలోని అధికార పాఠమును భారత సంవిధానము యొక్క 348(3) అనుచ్ఛేదము క్రింద అందరి ఎరుక నిమిత్తము ప్రచురించబడుచున్నది.

**2026లోని 2వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము**

భారత ప్రజారాజ్యపు డెబ్బై ఆరవ సంవత్సరములో గవర్నరుచే జారీ చేయబడినది.

**ఆంధ్రప్రదేశ్ గ్రామ సచివాలయములు మరియు వార్డు సచివాలయముల (జిఎస్‌డబ్ల్యుఎస్) చట్టము, 2023ను ఇంకనూ సవరించుటకైన అధ్యాదేశము.**

19.07.2019వ తేదీగల పిఆర్&ఆర్‌డి (ఎమ్‌డిఎల్-I) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.110 మరియు 20.07.2019వ తేదీగల ఎమ్ఎ&యుడి (యుబిఎస్) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.217 ద్వారా అర్హత కలిగిన పౌరులకు సేవలు మరియు సంక్షేమ పథకాల ప్రయోజనములను వారి ఇంటి వద్దకే అందించడానికి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 15004 గ్రామ/వార్డు సచివాలయములను ఏర్పాటు చేసినందుననూ;

మరియు, పర్యవసానంగా 21.12.2019వ తేదీగల జిఎడి (మంత్రి మండలి-II) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.156 ద్వారా ప్రభుత్వము, గ్రామ వాలంటీర్లు/వార్డు వాలంటీర్లు మరియు గ్రామ సచివాలయములు/వార్డు సచివాలయముల శాఖను ఏర్పాటు చేసినందుననూ;

మరియు, భారత సంవిధానములోని 11వ మరియు 12వ అనుసూచిలో పేర్కొనిన పౌర సేవల సూచిక జాబితాతో సహా ప్రధానంగా పౌరుని దృష్టిలో ఉంచుకొని అసంఖ్యాకమైన ఇతర సేవలను మరియు సదుపాయములను అందించుటకు మరియు గ్రామ సచివాలయములు మరియు వార్డు సచివాలయములకు చట్టబద్ధమైన రూపాన్ని కల్పించుటకు మరియు వాటికి సంబంధించిన విషయముల కొరకు లేదా వాటి ఆనుషంగికముల కొరకు ఒక నూతన వ్యవస్థను కల్పించడానికి ఆంధ్రప్రదేశ్ శాసనమండలి "ఆంధ్రప్రదేశ్ గ్రామ సచివాలయములు మరియు వార్డు సచివాలయముల (జిఎస్‌డబ్ల్యుఎస్) చట్టము, 2023"ను రూపొందించినందుననూ;

మరియు, ప్రభుత్వము జిల్లా, మండల/యుఎల్‌బి స్థాయిలలో 3 అంచెల జిఎస్‌డబ్ల్యుఎస్ వ్యవస్థ ఏర్పాటు కొరకు 25.01.2025వ తేదీగల జిఎస్‌డబ్ల్యుఎస్ శాఖ, జి.ఓ.ఎమ్ఎస్.నెం.01 మరియు 28.08.2025వ తేదీగల జిఎస్‌డబ్ల్యుఎస్ శాఖ, జి.ఓ.ఎమ్ఎస్.నెం.10 ద్వారా ప్రభుత్వము ఉత్తరువులను జారీచేసి గ్రామ/వార్డు సచివాలయముల పటిష్టమైన పర్యవేక్షణ, సమన్వయం మరియు నిర్వహణ కొరకు అనేక పోస్టులను మంజూరు చేసినందుననూ;

మరియు, ఇంకనూ 2047 నాటికి అద్వితీయ వేగవంతమైన వ్యాపార నిర్వహణతో ఆనందకర, అభివృద్ధిచెందుతున్న మరియు బాధ్యతాయుతమైన తెలుగువారిగా, ప్రగతిశీల మరియు సమ్మిళిత సమాజాన్ని, పెంపొందించడం నవకల్పనల వ్యాలీగా, అంతర్జాతీయ సమాజానికి విజ్ఞాన కేంద్రంగా, రాష్ట్రం ఉండాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆశిస్తున్నది. స్వర్ణాంధ్ర మరియు 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యాలు మరియు దార్శనికతను సాధించుట కొరకు గ్రామ/వార్డు సచివాలయాలకు కొత్త రూపు ఇవ్వవలసిన అవసరమున్నందుననూ;

మరియు, స్వర్ణాంధ్ర దార్శనిక పత్రం ప్రకారం ఉద్యోగుల యొక్క చర్యలు మరియు బాధ్యతలను సవరించవలసిన అవసరమున్నది. స్వర్ణాంధ్ర లక్ష్యాలు అనగా గ్రామ/వార్డు సచివాలయ సేవలను తగు రీతిగా వినియోగించుకుంటూ పౌరుల వ్యక్తిగత, కుటుంబ మరియు సమాజ అవసరాలను తీర్చడానికి మానవ వనరుల అభివృద్ధితో పాటు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మరియు పారిశ్రామిక అభివృద్ధిని సాధించుటలో గ్రామ/వార్డు సచివాలయాలు కీలక పాత్ర పోషించవలసి ఉన్నందుననూ;

మరియు, జిఎస్‌డబ్ల్యుఎస్ శాఖ యొక్క ప్రస్తుత పేరు, శాఖ యొక్క ప్రస్తుత కార్యకలాపాలు, బాధ్యతలు లేదా అవి అందించవలసిన సేవల యొక్క పూర్తి పరిధిని నిర్దిష్టంగా వివరించనందున, వ్యూహాత్మక మరియు నిర్వహణ కారణాల దృష్ట్యా నామావళిని మార్చవలసిన అవసరమున్నది. ఆ పేరు శాఖ యొక్క ప్రస్తుత విధులు, పరిధి మరియు తదనంతర లక్ష్యాల యొక్క విస్తృత లక్ష్యంతో వ్యూహాత్మక సమరేఖలో ఉత్తమంగా ప్రతిబింబించే విధంగా ఉండవలసినందుననూ;

మరియు, అందువలన, జిఎస్‌డబ్ల్యుఎస్ శాఖ, డైరెక్టరేటు, గ్రామ/వార్డు సచివాలయములు మరియు జిల్లా జిఎస్‌డబ్ల్యుఎస్ కార్యాలయముల నామావళిని క్రింద పేర్కొన్న విధంగా మార్చాలని ప్రతిపాదించడమైనందుననూ;

(ఎ) జిఎస్‌డబ్ల్యుఎస్ శాఖను స్వర్ణ గ్రామము మరియు స్వర్ణ వార్డు శాఖగా పేరును మార్చవలెను;

(బి) జిఎస్‌డబ్ల్యుఎస్ డైరెక్టరును స్వర్ణ గ్రామము మరియు స్వర్ణ వార్డు డైరెక్టరుగా పేరును మార్చవలెను;

(సి) గ్రామ సచివాలయమును స్వర్ణ గ్రామము – గ్రామము పేరుగా పేరును మార్చవలెను; (లేదా)

గ్రామ సచివాలయమును స్వర్ణ గ్రామము – ప్రాంతం పేరు – గ్రామము పేరుగా (ఒక గ్రామములో బహుళ సచివాలయములు ఉన్నట్లయితే) పేరును మార్చవలెను;

(డి) వార్డు సచివాలయమును స్వర్ణ వార్డు – వార్డు నెం./ప్రాంతం – యుఎల్‌బి పేరుగా పేరును మార్చవలెను;

(ఇ) జిల్లా జిఎస్‌డబ్ల్యుఎస్ కార్యాలయాన్ని జిల్లా స్వర్ణ గ్రామము మరియు స్వర్ణ వార్డు కార్యాలయముగా పేరును మార్చవలెను మరియు సదరు కార్యాలయాన్ని పర్యవేక్షిస్తున్న అధికారిని జిల్లా స్వర్ణ గ్రామము మరియు స్వర్ణ వార్డు అధికారి (డిఎస్‌జి & ఎస్‌డబ్ల్యుఓ)గా పేరు మార్చవలెను;

(ఎఫ్) 3 అంచెల జిఎస్‌డబ్ల్యుఎస్ వ్యవస్థ క్రిందగల మండలాలు/యుఎల్‌బిలలో స్థాపించబడిన జిఎస్‌డబ్ల్యుఎస్ విభాగాలను మండల స్వర్ణ గ్రామము విభాగం మరియు పట్టణ స్వర్ణ వార్డు విభాగముగా పేరు మార్చవలెను మరియు సదరు కార్యాలయాన్ని పర్యవేక్షించు అధికారిని మండల స్వర్ణ గ్రామము అధికారి/పట్టణ స్వర్ణ వార్డు అధికారి (ఎమ్ఎస్‌జిఓ/యుఎస్‌డబ్ల్యుఓ)గా పేరు మార్చవలెను.

మరియు, పైన పేర్కొన్న స్వర్ణ గ్రామము మరియు స్వర్ణ వార్డు కార్యాలయములు, పౌరులు ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికముగా సమగ్రంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేయవలెను మరియు ప్రస్తుతమున్న వాటికి అదనముగా ఈ క్రింది చర్యలు మరియు బాధ్యతలతో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో వరుసగా స్వర్ణ గ్రామము మరియు స్వర్ణ వార్డులను సుస్థిరమైన అభివృద్ధి కేంద్రాలు ("సుస్థిరాభివృద్ధి కేంద్రాలు")గా చేయును;

(ఎ) వివిధ సంక్షేమ పథకములు మరియు కార్యక్రమాలను అమలుపరచటం.

(బి) భౌతిక మరియు పర్యావరణ మౌలిక సదుపాయములను అభివృద్ధిపరచటం.

(సి) మంచి పరిపాలన (సుపరిపాలన) ఇందులో సేవలు అందించడం, నైపుణ్య మరియు సాంకేతికతను పెంపొందించడం చేరియుండును.

మరియు, పై లక్ష్యాలను వెంటనే అమలు చేయాలని నిర్ణయించడమైనందుననూ;

తదనుసారముగా, ఆంధ్రప్రదేశ్ గ్రామ సచివాలయములు మరియు వార్డు సచివాలయముల (జిఎస్‌డబ్ల్యుఎస్) చట్టము, 2023ను తగిన విధముగా సవరించుటకు ప్రభుత్వము నిర్ణయించినది;

మరియు, రాష్ట్ర శాసనమండలి ఇప్పుడు సమావేశములో లేనందుననూ మరియు వెంటనే చర్య తీసుకొనవలసిన పరిస్థితులేర్పడినవని ఆంధ్రప్రదేశ్ గవర్నరు అభిప్రాయపడినందుననూ.

భారత సంవిధానములోని 213వ అనుచ్ఛేదపు ఖండము (1) ద్వారా ఒసగబడిన అధికారములను వినియోగిస్తూ, గవర్నరు ఇప్పుడు ఇందుమూలంగా ఈ క్రింది అధ్యాదేశమును జారీచేయుచున్నారు:–

1. (1) ఈ అధ్యాదేశమును ఆంధ్రప్రదేశ్ గ్రామ సచివాలయములు మరియు వార్డు సచివాలయముల (జిఎస్‌డబ్ల్యుఎస్) (సవరణ) అధ్యాదేశము, 2026 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది వెంటనే అమలులోనికి రావలెను.

2. ఆంధ్రప్రదేశ్ గ్రామ సచివాలయములు మరియు వార్డు సచివాలయముల (జిఎస్‌డబ్ల్యుఎస్) చట్టము, 2023 (ఇందు ఇకమీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని, 1వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో "ఆంధ్రప్రదేశ్ గ్రామ సచివాలయములు మరియు వార్డు సచివాలయములు (జిఎస్‌డబ్ల్యుఎస్)" అను పదములకు బదులుగా "ఆంధ్రప్రదేశ్ స్వర్ణ గ్రామము మరియు స్వర్ణ వార్డు (ఎస్‌జిఎస్‌డబ్ల్యు)" అను పదములను ఉంచవలెను. 1వ పరిచ్ఛేదమునకు సవరణ.

2వ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టములోని 2వ పరిచ్ఛేదములో,–

"(i) ఖండము(1)లో ఆంధ్రప్రదేశ్ గ్రామ సచివాలయములు మరియు వార్డు సచివాలయములు (జిఎస్‌డబ్ల్యుఎస్)" అను పదములకు బదులుగా "ఆంధ్రప్రదేశ్ స్వర్ణ గ్రామము మరియు స్వర్ణ వార్డు (ఎస్‌జిఎస్‌డబ్ల్యు)" అను పదములను ఉంచవలెను.

(ii) ఖండము (3)కి బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,–

"(3) "కమీషనర్" అనగా స్వర్ణ గ్రామము మరియు స్వర్ణ వార్డు కమీషనర్/ డైరెక్టరు అని అర్థము".

(iii) ఖండము (5)లో "గ్రామ సచివాలయములు మరియు వార్డు సచివాలయముల (జిఎస్‌డబ్ల్యుఎస్) శాఖ" అను పదములకు బదులుగా "స్వర్ణ గ్రామము మరియు స్వర్ణ వార్డు (ఎస్‌జిఎస్‌డబ్ల్యు) శాఖ" అను పదములను ఉంచవలెను.

(iv) ఖండము (7)లో "పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో సచివాలయములు" అను పదములకు బదులుగా "గ్రామీణ ప్రాంతాలలో స్వర్ణ గ్రామము మరియు పట్టణ ప్రాంతాలలో స్వర్ణ వార్డు" అను పదములను ఉంచవలెను.

(v) ఖండము (12)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,–

"స్వర్ణ గ్రామము/స్వర్ణ వార్డు" అనగా ఇప్పటి వరకు జారీచేసిన వివిధ ప్రభుత్వ ఉత్తరువుల క్రింద ఏర్పాటు చేసిన మరియు స్వర్ణ గ్రామము మరియు స్వర్ణ వార్డు కమీషనరు/ డైరెక్టరుచే నియంత్రించబడిన/నిర్వహించబడిన/పర్యవేక్షణ చేయబడిన భవనము/ప్రాంతము/ వ్యవస్థ/కార్యాలయము అని అర్థము మరియు గ్రామీణ ప్రాంతాలలో స్వర్ణ గ్రామము మరియు పట్టణ ప్రాంతాలలో స్వర్ణ వార్డుగా పేర్కొనబడును.".

3వ పరిచ్ఛేదమునకు సవరణ.

4. ప్రధాన చట్టములోని 3వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,–

"(ఎ) ఈ చట్టములోని నిబంధనల ననుసరించి, ఇందు ఇటుపిమ్మట "శాఖ"గా పిలువబడు, గ్రామీణ ప్రాంతాలలో స్వర్ణ గ్రామము మరియు పట్టణ ప్రాంతాలలో స్వర్ణ వార్డును పర్యవేక్షించు శాఖను "స్వర్ణ గ్రామము మరియు స్వర్ణ వార్డు (ఎస్‌జిఎస్‌డబ్ల్యు) శాఖ"గా పిలువబడును.

(బి) ఆయా సమయములలో ప్రభుత్వము జారీచేసిన అనేక ప్రభుత్వ ఉత్తరువుల క్రింద ఏర్పాటు చేయబడిన గ్రామ సచివాలయములు మరియు వార్డు సచివాలయములు, గ్రామీణ ప్రాంతాలలో స్వర్ణ గ్రామము మరియు పట్టణ ప్రాంతాలలో స్వర్ణ వార్డుగా ప్రస్తుతము పేరు మార్చబడి మరియు ఈ చట్టములోని నిబంధనల క్రింద స్థాపించబడి మరియు ఏర్పాటు చేయబడినట్లుగా భావించబడవలెను.

(సి) స్వర్ణ గ్రామము మరియు స్వర్ణ వార్డు (ఎస్‌జిఎస్‌డబ్ల్యు) శాఖ ఏర్పాటు:–

(i) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి/ముఖ్య కార్యదర్శి/ప్రభుత్వ కార్యదర్శి, స్వర్ణ గ్రామము మరియు స్వర్ణ వార్డు (ఎస్‌జిఎస్‌డబ్ల్యు) శాఖ.

(ii) కమీషనరు/డైరెక్టరు, స్వర్ణ గ్రామము మరియు స్వర్ణ వార్డు.

(iii) డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి మరియు పంచాయతీరాజ్ (ఏపిఎస్ఐఆర్డిపిఆర్) సంస్థ.

(iv) గ్రామీణ ప్రాంతాలలో స్వర్ణ గ్రామము మరియు పట్టణ ప్రాంతాలలో స్వర్ణ వార్డు ఉద్యోగులు మరియు డిప్యుటేషన్ పైన గాని లేదా ఇతర విధముగా గాని శాఖ కొరకు ప్రత్యేకముగా తీసుకొనిన సిబ్బంది, సిబ్బందిని తీసుకొను విధానము మరియు దాని యొక్క ప్రమాణాలు/అర్హత, భారత సంవిధానములోని 309వ అనుచ్ఛేదముతో సంగతముగా ఉండవలెను.

(v) జిల్లా స్వర్ణ గ్రామము మరియు స్వర్ణ వార్డు (డిఎస్‌జి & ఎస్‌డబ్ల్యుఓ) అధికారి, జిల్లా స్వర్ణ గ్రామము మరియు స్వర్ణ వార్డు కార్యాలయమునకు బాధ్యత వహించవలెను.

(vi) మండల స్వర్ణ గ్రామము అధికారి/పట్టణ స్వర్ణ వార్డు అధికారి, మండలము/యుఎల్‌బి కార్యాలయములలో వరుసగా స్వర్ణ గ్రామము మరియు స్వర్ణ వార్డులకు బాధ్యత వహించవలెను.

5. ప్రధాన చట్టములోని 4వ పరిచ్ఛేదపు ఖండము (సి)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,– 4వ పరిచ్ఛేదమునకు సవరణ.

"(సి) కార్యదర్శి, స్వర్ణ గ్రామము మరియు స్వర్ణ వార్డు (ఎస్‌జిఎస్‌డబ్ల్యు) శాఖ యొక్క నిర్వహణను పర్యవేక్షించు బాధ్యత వహించవలెను.".

6. ప్రధాన చట్టములోని 5వ పరిచ్ఛేదములో,– 5వ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) ఖండము (సి)లో "సచివాలయములు" అను పదములకు బదులుగా "గ్రామీణ ప్రాంతాలలో స్వర్ణ గ్రామము మరియు పట్టణ ప్రాంతాలలో స్వర్ణ వార్డు" అను పదములను ఉంచవలెను.

(ii) ఖండము (ఇ)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,–

"(ఇ) కమీషనరు/డైరెక్టరు, గ్రామీణ ప్రాంతాలలో స్వర్ణ గ్రామము మరియు పట్టణ ప్రాంతాలలో స్వర్ణ వార్డు పనితీరును నిర్ణీత కాలములలో సమీక్షించవలెను మరియు సముచితమని భావించినపుడు, ఉద్యోగులపై క్రమశిక్షణ ప్రొసీడింగులను ప్రారంభించుటకైన సిఫారసులతో సహా స్వర్ణ గ్రామము మరియు స్వర్ణ వార్డు పనితీరును క్రమబద్ధం చేయుటకు తగిన చర్యలను తీసుకొనవలెను".

7. ప్రధాన చట్టములోని 6వ పరిచ్ఛేదపు ఖండము (బి)లో "జిఎస్‌డబ్ల్యుఎస్ శాఖ" అను పదములకు బదులుగా "స్వర్ణ గ్రామము మరియు స్వర్ణ వార్డు (ఎస్‌జిఎస్‌డబ్ల్యు) శాఖ" అను పదములను ఉంచవలెను. 6వ పరిచ్ఛేదమునకు సవరణ.

8. ప్రధాన చట్టములోని 9వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,– 9వ పరిచ్ఛేదమునకు సవరణ.

"9. గ్రామీణ ప్రాంతాలలో స్వర్ణ గ్రామము మరియు పట్టణ ప్రాంతాలలో స్వర్ణ వార్డులలో ఈ క్రింద వివరించినట్లుగా కృత్యములను నిర్వర్తించుటకు వివిధ సంబంధిత శాఖలకు చెందిన ఈ క్రింది ఉద్యోగులను నియమించవలసి ఉంది:–

## పట్టిక - I

### స్వర్ణ గ్రామము ఉద్యోగులు

| క్రమ సంఖ్య | ఉద్యోగి హోదా | ప్రాథమిక విధులు | సంబంధిత శాఖ |
|---|---|---|---|
| 1. | పంచాయతీ కార్యదర్శి (గ్రేడ్-V) | పంచాయతీ కార్యనిర్వహణ అధికారి, గ్రామ పంచాయతీ మరియు స్వర్ణ గ్రామము మధ్య అనుసంధాన అధికారిగా, ఆస్తులు/ రికార్డుల కన్వీనర్, సంరక్షకుడు - డ్రాయింగ్ మరియు బట్వాడా మొదలగు వాటికి అధికారిగా వ్యవహరించును. | పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి |
| 2. | పంచాయతీ కార్యదర్శి (గ్రేడ్-VI) (డిజిటల్ సహాయకుడు) | విజ్ఞాపనల ప్రాసెసింగ్ మరియు తగురీతిగా ఆమోదించిన తరువాత సేవలను అందించడం మొదలైనవి. | పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి |
| 3. | ఇంజనీరింగ్ సహాయకుడు | రహదారులు, మురుగునీటి పారుదల, త్రాగునీటి సరఫరా, వికసిత్ భారత్ - గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్ (గ్రామీణ) మరియు మన బడి - మన భవిష్యత్తు మొదలగునటువంటి మౌలిక సదుపాయములకు సంబంధించిన పనులను అమలుపరచుట. | పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి |
| 4. | సంక్షేమ మరియు విద్యా సహాయకుడు | ఎన్‌టిఆర్ పింఛను భరోసా, మత్స్యకార సేవలో, ఆటోడ్రైవర్ల సేవలో, తల్లికి వందనం సంక్షేమ పథకాలను అందించడం - మధ్యాహ్న భోజనము అమలు మొదలగు విద్యాయేతర కార్యకలాపాల గురించి పాఠశాలలను తనిఖీలు చేయుట మొదలైనవి. | సాంఘిక సంక్షేమ/ గిరిజన సంక్షేమ |
| 5. | వ్యవసాయ/ ఉద్యానవన/ పట్టుపెంపక సహాయకుడు | ఆర్‌ఎస్‌కె కేంద్రం - ఏకీకృత గ్రామ ప్రణాళిక - శాఖల పథకములు/సేవలు మొదలైనవి. | వ్యవసాయ మరియు సహకార |
| 6. | పశువైద్య/ మత్స్య సహాయకుడు | పశుపోషణ చట్టము, చేపల పెంపకం మొదలగు వాటి క్రింద దరఖాస్తులను, ప్రాసెసింగ్ చేయుటకు రాష్ట్ర మరియు కేంద్ర పథకముల కొరకు లబ్ధిదారులను ఎంపిక చేయుట. | పశు సంవర్ధన, మత్స్య |
| 7. | గ్రామ రెవెన్యూ అధికారి (గ్రేడ్-II) | భూమి రికార్డులు, పౌర సరఫరా విషయములు, కుల, ఆదాయ ధ్రువీకరణ మొదలైనటువంటి ధ్రువీకరణ పత్రములు జారీచేయడంలో సహాయపడుట మొదలైనవి. | రెవెన్యూ |

| | | | |
|---|---|---|---|
| 8. | సర్వే సహాయకుడు | భూముల సమగ్ర సర్వే, సర్వే రిజిస్టర్లన్నింటిని నిర్వహించుట మొదలైనవి. | రెవెన్యూ |
| 9. | మహిళా పోలీస్/ గ్రామ మహిళ సంరక్షణ కార్యదర్శి | మహిళలు మరియు బాలలకు భద్రతను కల్పించడం మొదలైనవి. | అంతరంగిక |
| 10. | ఇంధన సహాయకుడు | విద్యుత్తు సరఫరాలో సమస్యలు, షార్ట్‌సర్క్యూట్ పాయింట్‌లు మరియు ట్రాన్స్‌ఫార్మర్ పనిచేయక పోవడం వంటివి గుర్తించడం, డిస్కమ్ సిబ్బందికి సహాయం అందించడం మొదలైనవి. | ఇంధన |
| 11. | ఆక్జిలరి నర్స్ మిడ్‌వైఫ్ (ఎఎన్ఎమ్) | గర్భిణీల సంరక్షణ (నవజాత శిశువు/ ప్రసవానంతర), శిశుజననం, పోషకాహారం, అంటువ్యాధులు మరియు అంటువ్యాధులు కానివి మొదలైనవి. | ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ |

**పట్టిక - II**

**స్వర్ణ వార్డు ఉద్యోగులు**

| క్రమ సంఖ్య | ఉద్యోగి హోదా | ప్రాథమిక విధులు | సంబంధిత శాఖ |
|---|---|---|---|
| 1. | వార్డు పరిపాలక కార్యదర్శి | పన్నుల వసూలు, ఆస్తులను మదింపు చేయుట మరియు ఇతర వనరుల సేకరణ, బృంద నాయకుడుగా మరియు స్వర్ణ వార్డు ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించడం మొదలైనవి. | పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి |
| 2. | వార్డు పారిశుధ్యం మరియు పర్యావరణ కార్యదర్శి | పారిశుధ్యం, ఇంటింటి నుండి ఘన వ్యర్థాలను సేకరించుట, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర (ఎస్ఎఎస్ఎ) మరియు వివిధ ఇతర కార్యక్రమములను అమలుచేయుట మొదలైనవి. | పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి |
| 3. | వార్డు డేటా ప్రాసెసింగ్ కార్యదర్శి | విజ్ఞాపనల ప్రాసెసింగుకు సర్వీసు ప్రొవైడరు మరియు తగురీతిగా ఆమోదించిన తరువాత సేవలను అందించుట, ఆధార్ మరియు సియస్‌సి సేవలు మొదలైనవి. | పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి |
| 4. | వార్డు వసతుల కార్యదర్శి | త్రాగునీటి సరఫరా, రహదారులు, మురుగునీటి కల్వర్టులు, గృహ నిర్మాణాలు మరియు మనబడి - మన భవిష్యత్తు మొదలైనటువంటి మౌలిక సౌకర్యాల పనులను నిర్వహించుట. | పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి |
| 5. | వార్డు సంక్షేమ మరియు విద్యా కార్యదర్శి | సంక్షేమ కార్యకలాపాలు, సంక్షేమ పథకాలను అందించడం మరియు స్వయం సహాయక బృందాలతో సమన్వయం చేసుకొనుట పాఠశాలల పనితీరు, మధ్యాహ్న భోజన కార్యక్రమం మొదలైనవి. | పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి |

| | | | |
|---|---|---|---|
| 6. | వార్డు ప్రణాళిక మరియు క్రమబద్ధీకరణ కార్యదర్శి | భవన నిర్మాణానికి అనుమతులను జారీ చేయడంలో సహాయపడటం, లే అవుట్‌లను ఆమోదించుట, ఆక్రమణలను గుర్తించడం, తనఖా రిజిస్టర్ నిర్వహణ మరియు పర్యవేక్షణ, నిషేధిత ఆస్తి వాచ్ రిజిస్టర్‌ను నిర్వహించుట మొదలైనవి. | పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి |
| 7. | వార్డు రెవెన్యూ కార్యదర్శి | భూమి రికార్డులు, పౌర సరఫరాల విషయములు, కుల, ఆదాయ ధ్రువీకరణ వంటి ధ్రువీకరణ పత్రాలను జారీచేయడంలో సహాయపడటం మొదలైనవి. | రెవెన్యూ |
| 8. | వార్డు మహిళల మరియు బలహీన వర్గాల రక్షణ కార్యదర్శి/ వార్డు మహిళ సంరక్షణ కార్యదర్శి | మహిళలు మరియు బాలలకు రక్షణ కల్పించడం మొదలైనవి. | అంతరంగిక |
| 9. | వార్డు ఇంధన కార్యదర్శి | విద్యుత్తు సరఫరాలో సమస్యలు, షార్ట్ సర్క్యూట్ పాయింట్‌లు మరియు ట్రాన్స్ ఫార్మర్ పనిచేయక పోవడం వంటి వాటిని గుర్తించడం, డిస్కమ్ సిబ్బందికి సహాయపడటం మొదలైనవి. | ఇంధన |
| 10. | వార్డు ఆరోగ్య కార్యదర్శి | గర్భిణీల సంరక్షణ (నవజాత శిశువు/ ప్రసవానంతర) శిశు జననం, పోషకాహారం, అంటువ్యాధులు మరియు అంటువ్యాధులు కానివి మొదలైనవి. | ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ |

**వివరణ 1 :** మహిళా పోలీస్ లేదా గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి/వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి (వారు ఏదేని ఇతర హోదాతో పిలువబడినను) భారత పోలీస్ చట్టము, 1861 లేదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోలీసు శాఖచే నిర్వహించబడుతున్న అట్టి ఇతర శాసనములను పరిపాలించు అర్థం పరిధిలో "పోలీస్"గా ఉండరాదు (1861లోని 5వ కేంద్ర చట్టము);

**వివరణ 2 :** ప్రభుత్వము ఆయా సమయములలో లేదా సందర్భానుసారం సంబంధిత శాఖ జారీచేసిన మార్గదర్శకాలను పురస్కరించుకొని ఉద్యోగులకు విధులు కేటాయించబడవలెను.

**వివరణ 3 :** ఆయా సంబంధిత శాఖలు జారీచేసిన సర్వీసు నియమముల ప్రకారము ఉద్యోగులు విధులను నిర్వహిస్తారు.

**వివరణ 4 :** గ్రామీణ ప్రాంతాలలో స్వర్ణ గ్రామము మరియు పట్టణ ప్రాంతాలలో స్వర్ణ వార్డులను వర్గీకరించుటకు, స్వర్ణ గ్రామము మరియు స్వర్ణ వార్డులలో పనిచేయుటకు ఉద్యోగుల సంఖ్యను విహితపరచుటకు ప్రభుత్వమునకు అధికారము కలదు.

**వివరణ 5 :** పై ఉద్యోగులు, ఆయా సమయములందు స్వర్ణ గ్రామము మరియు స్వర్ణ వార్డు శాఖచే అప్పగించబడిన కృత్యములు, విధులు మరియు పనులను నిర్వర్తించవలెను.

9. ప్రధాన చట్టములోని 10వ పరిచ్ఛేదములో,– 10వ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) ఖండములు (ఎ) మరియు (బి)లకు బదులుగా ఈ క్రింది వాటిని ఉంచవలెను, అవేవనగా,–

**(ఎ) సేవను అందించుట**

(i) గ్రామీణ ప్రాంతాలలో స్వర్ణ గ్రామము మరియు పట్టణ ప్రాంతాలలో స్వర్ణ వార్డుల ద్వారా పౌర–కేంద్రీకృత సేవలను అందించుటకు.

(ii) ఆయా సమయములందు విహితపరచబడిన విధంగా, అట్టి సర్వీసు ఛార్జీలను వసూలుచేసిన మీదట, గ్రామీణ ప్రాంతాలలో స్వర్ణ గ్రామము మరియు పట్టణ ప్రాంతాలలో స్వర్ణ వార్డులు అందించు సేవలు, ప్రభుత్వము ఆయా సమయములందు జారీచేసిన అధిసూచనల ప్రకారం ఉండవలెను.

(iii) వివిధ శాసనముల క్రింద సంబంధిత ప్రాధికారులచే తగినట్లుగా ఆమోదించబడి, గ్రామీణ ప్రాంతాలలో స్వర్ణ గ్రామము మరియు పట్టణ ప్రాంతాలలో స్వర్ణ వార్డుల ద్వారా అందించిన సేవలు, ప్రస్తుతము అమలులో ఉన్న శాసనమునకు విరుద్ధముగా ఏమున్నప్పటికీ, శాసనమాన్యతను కలిగి ఉన్నట్లుగా పరిగణించబడవలెను.

(iv) శాఖ అందించిన సేవ కారణంగా పౌరులకు అందించిన ధ్రువపత్రాలు, సంబంధిత శాసనముల ప్రకారము శాసనమాన్యతను కలిగి ఉండవలెను.

**(బి) సంక్షేమ పథకాల అమలు**

శాఖ, మార్గదర్శకాలను, ప్రామాణిక నిర్వహణ కార్యవిధానములను (ఎస్ఓపి) జారీచేయవలెను మరియు గ్రామీణ ప్రాంతాలలో స్వర్ణ గ్రామము మరియు పట్టణ ప్రాంతాలలో స్వర్ణ వార్డుల ద్వారా సంక్షేమ పథకాల అమలుకు అవసరమైన లాజిస్టికల్ సహాయాన్ని అందించవలెను.

10. ప్రధాన చట్టములోని 15వ పరిచ్ఛేదములో "గ్రామ సచివాలయములు మరియు వార్డు సచివాలయములు" అను పదములకు బదులుగా "గ్రామీణ ప్రాంతాలలో స్వర్ణ గ్రామము మరియు పట్టణ ప్రాంతాలలో స్వర్ణ వార్డు" అను పదములను ఉంచవలెను. 15వ పరిచ్ఛేదమునకు సవరణ.

**ఎస్. అబ్దుల్ నజీర్,**
ఆంధ్రప్రదేశ్ గవర్నరు.

**గొట్టాపు ప్రతిభాదేవి,**
ప్రభుత్వ కార్యదర్శి,
న్యాయ, శాసన వ్యవహారములు మరియు
న్యాయపాలన, న్యాయశాఖ.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.